క్లుప్తంగా

ఆర్థిక సాయం అందజేత



వెంకటాచలం : మండలంలోని అనికేపల్లి గ్రామంలో కల్లుగీత కార్మికుడు నాశన అంకయ్య ప్రమాదవశాత్తు మృతిచెందగా, అతని కుటుంబ సభ్యులకు గౌడ- కల్లుగీత పారిశ్రామికుల సంఘం, గౌడ సేవాసమితి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.20 వేల ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. సంఘ అధ్యక్షుడు తోట ప్రభాకర్, జిల్లా కార్యదర్శి కోసూరు వెంకటసుబ్బయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ కోసూరు పద్మాగౌడ్ ఉన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ



పొదలకూరు : మండలంలోని ఇనుకుర్తి జెడ్పీ హైస్కూల్‌కు అదే గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అక్కెం నాగార్జునరెడ్డి, ఆయన బంధువు కేతు సాంబశివారెడ్డి రూ.42 వేలు విలువైన మైక్‌సెట్‌ను వితరణగా బుధవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు అభినందన



కొడవలూరు : మండలంలోని నార్తురాజుపాళెం హైస్కూల్ ప్లస్‌లో జరిగిన నాడు–నేడు పనులను ఏపీ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కమిషనర్ నాగార్జున యాదవ్ బుధవారం పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యతగా ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అందుకు కృషి చేసిన హెచ్‌ఎం డి.ఓబులేసును ఆయన శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 ఎస్.అంకయ్య, డీఈ శ్యాంసన్, ఏఈ నజీర్, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతల ఇంటింటి ప్రచారం



మనుబోలు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నేతలు మనుబోలు మండల కేంద్రంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి జరిగిందని, వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, అనమాల ప్రభాకర్‌రెడ్డి, ఏలూరు భాస్కర్‌రెడ్డి, చల్లా నవకోటి, ముంగర రవీంద్రరెడ్డి, కేవీఆర్ గౌడ్, దాసరి మహేంద్రవర్మ పాల్గొన్నారు.

లక్ష్యం దిశగా సాగాలి



కోవూరు : ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడు డి.నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జెడ్పీ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో 2023 విద్యాసంవత్సరానికి పదో తరగతిలో నియోజకవర్గ స్థాయిలో రాణించిన నలుగురు విద్యార్థులకు రూ.10 వేల చొప్పున ప్రోత్సాహక నగదును ఆయన బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైస్ ఎంపీపీ నరసింహులు రెడ్డి తన సొంత నిధులతో విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పడుగుపాడు సహకార సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, మండల ఏఏబీ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం నరసింహమూర్తి పాల్గొన్నారు.

రేపు జాబ్‌మేళా

నెల్లూరు(మినీబైపాస్): నెల్లూరులోని ఆటోనగర్‌లో ఉన్న ఉపాధి కార్యాలయంలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కేవీ రామాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరులోని కై లాష్‌నాథ్ ఎంటర్‌ప్రైజెస్, శ్రీసిటీలోని రూఫ్‌వెస్ట్ రియల్ ఎస్టేట్ కంపెనీల్లో ఉద్యోగాల భర్తీకి నిర్వహిస్తున్న మేళాకు ఆసక్తిగల అభ్యర్థులు ఆరోజు ఉదయం 10.30 గంటలకు తమ విద్యార్హత ధ్రువీకరణపత్రాలతో హాజరుకావాలన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం



మనుబోలు : పౌష్టికాహారంపై మహిళలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపర్‌వైజర్ రమణమ్మ

మనుబోలు : బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు మంచి పౌష్టికాహారం ఇవ్వడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణమ్మ అన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని బద్దెవోలు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల బరువును నమోదు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పోషకాహార ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు దారసానమ్మ, రాధ, ఏఎన్‌ఎం చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లపూడిలో..

ముత్తుకూరు : మండలంలోని తాళ్లపూడి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అమ్మణమ్మ మాట్లాడుతూ, బాలింతలు, గర్భిణులు, చిన్నపిల్లల్లో పౌష్టికాహార లోపం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపసర్పంచ్ అల్లంపాటి గోపాల్ చేతుల మీదుగా పౌష్టికాహార కిట్‌లు పంపిణీ చేశారు. సచివాలయ కన్వీనర్ దువ్వూరు హరికృష్ణ, హెచ్‌ఎం గురవయ్య, అంగన్‌వాడీ సిబ్బంది శారద, శ్రీలత, సుభాషిణి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పోషకాహారంతో వ్యాధులు దూరం

కొడవలూరు: పోషక విలువలున్న శ్రేష్ఠమైన ఆహారం తీసుకోవడం ద్వారా అనేక రకాల వ్యాధులను దూరం చేయవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు టి.నాగభూషణమ్మ, ఎస్.నిర్మల, వి.పద్మావతి సూచించారు. మండలంలోని నార్తురాజుపాళెంతో పాటు యల్లాయపాళెం సెక్టార్ రెడ్డిగుంట, కొడవలూరు సెక్టార్ తలమంచిలో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. నార్తురాజుపాళెంలో మహిళా పోలీసు అనూరాధ, ఏఎన్‌ఎం దీనమ్మ, అంగన్‌వాడీలు విజయమ్మ, రాజమ్మ, సుదర్శన, సునీత, మంజుల, రెడ్డిగుంటలో ఏఎన్‌ఎం సుకన్య, అంగన్‌వాడీలు రాధమ్మ, కవిత, ధనమ్మ, జ్యోత్స్న, నీరజ, విజయలక్ష్మి, సుఖవేణి, తలమంచిలో అంగన్‌వాడీలు సౌజన్య, హేమలత, పద్మావతి పాల్గొన్నారు.



కొడవలూరు: నార్తురాజుపాళెంలో..



ముత్తుకూరు : పౌష్టికాహార కిట్‌ల అందజేత

సోమిరెడ్డి రాజకీయ భవిత సమాప్తం



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి కాకాణి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

తోటపల్లిగూడూరు : టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రాజకీయ భవిత సమాప్తమైందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాపిరెడ్డిపాళేనికి చెందిన టీడీపీ ముఖ్య నేతలు పాలకూర సుధీర్, పత్రి శీనయ్య, దారా మస్తాన్‌తో పాటు 50 టీడీపీ కుటుంబాలు మంగళవారం రాత్రి వైఎస్సార్‌సీపీలో చేరాయి. నెల్లూరులోని మంత్రి కాకాణి నివాసంలో ఈ మేరకు వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో రోజురోజుకు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు పెరుగుతోందన్నారు. జిల్లాలో టీడీపీ అంతరించిపోవడానికి సోమిరెడ్డే కారకుడని సొంత పార్టీ నేతలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత న్యాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు తిరువళ్లూరు ఈశ్వరయ్య, వెంకటేశ్వర్లు, నెల్లూరు లక్ష్మణ్, దద్దోలు వెంకటకృష్ణయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



సీసీరోడ్డుకు శంకుస్థాపన చేసిన నాయకులు, అధికారులు



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ లక్ష్మయ్య

విడవలూరు: మండలంలోని పెద్దపాళెం గ్రామంలో రూ.18 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లను సర్పంచ్ మేకల ప్రసన్న బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తీరప్రాంతాల అభివృద్ధిలో భాగంగా రోడ్లు వేసినట్లు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు, ఎంపీపీ కె.సౌందర్య, ఎంపీటీసీ అక్కయ్యగారి బుజ్జమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు ఎం.పోలయ్య, ఎన్.రమణయ్య, ఎన్.చెంచురత్నం, ఎస్.రామలింగయ్య, ఎన్.శీనయ్య, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తీరప్రాంత వాసుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని స్థానిక వైఎస్సార్‌సీపీ నేత కొండూరు శ్రీనివాసులు అన్నారు. మండలంలోని పెద్దపాళెం గ్రామంలో జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మల లక్ష్మయ్య చేతుల మీదుగా మినరల్ వాటర్‌ప్లాంట్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉప్పునీటితో అనేక బాధలు పడుతున్న తమకు తాగునీరు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు కొండూరు వెంకటసుబ్బారెడ్డి, రాధయ్య, మురళీరెడ్డి, ఏడుకొండలు, ఎన్.భాస్కర్, ఎస్.సుధాకర్, డి.వెంకటేశ్వర్లు, ఎ.రాములు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కాకాణి పరామర్శ

మనుబోలు : వైఎస్సార్‌సీపీ నాయకుడు చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. గత కొంతకాలంగా అజయ్‌కుమార్‌రెడ్డి అనారోగ్యంతో మనుబోలులో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో మంత్రి కాకాణి ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. జెడ్పీటీసీ చిట్టమూరు అనితమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు హరగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రమణయ్య, మహేంద్రవర్మ, కోటేశ్వరగౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రసన్న పర్యటన నేడు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని కట్టుబడిపాళెం, మునులపూడి గ్రామాల్లో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి గురువారం పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు మల్లికార్జునరెడ్డి, సతీష్‌రెడ్డి బుధవారం తెలిపారు. కట్టుబడిపాళెంలో ఆర్వోప్లాంట్, మునులపూడిలో గ్రామ సచివాలయం ప్రారంభోత్సవంలో పాల్గొంటారని వివరించారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

పొదలకూరు : మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో కరుణామయి చారిటబుల్ హాస్పిటల్స్ వారు శుక్రవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు బుధవారం తెలిపారు. గ్రామంలోని రామాలయం వద్ద ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్యశిబిరం నిర్వహిస్తామన్నారు. సాధారణ వ్యాధులు, కంటి, ఎముకలు, కీళ్లు, దంత, ఇతర శస్త్రచికిత్సల నిపుణులు పాల్గొని పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తారన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

ఇందుకూరుపేట : మండలంలోని కొరుటూరు, మైపాడు, నరసాపురం గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీ సునీల్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సరఫరాను నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

అందరి సహకారంతో వీఎస్‌యూ అభివృద్ధి

- వీసీ జీఎం సుందరవల్లి



విశ్వేశ్వరరావును సన్మానించిన వీసీ తదితరులు

వెంకటాచలం: అందరి సహకారంతో విక్రమ సింహపురి యూనివర్సిటీని అభివృద్ధి చేస్తున్నామని వీసీ జీఎం సుందరవల్లి తెలిపారు. విశ్రాంత వీసీ సీఆర్ విశ్వేశ్వరరావు బుధవారం వర్సిటీని సందర్శించారు. పలు విభాగాలను పరిశీలించారు. ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సుందరవల్లి మాట్లాడుతూ వీఎస్‌యూ తొలి వీసీగా విశ్వేశ్వరరావు పనిచేశారన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్సిటీ అన్ని విధాలా అభివృద్ధి చెందడం చాలా సంతోషంగా ఉందన్నారు. న్యాక్ ఏ గ్రేడ్ సాధించడం గొప్ప విజయమన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ విజయానంద్‌కుమార్ బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో పడుగుపాడు సొసైటీ



మాట్లాడుతున్న పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి

కోవూరు : పడుగుపాడు సహకార సొసైటీ అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఆ సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ సమావేశ మందిరంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకు ద్వారా ఇప్పటివరకు బంగారు ఆభరణాలపై రూ.7 కోట్ల మేర రుణాలు అందించామని, రైతులకు రూ.12 కోట్ల మేర ఎస్టీఓ రుణాలు, రూ.3 కోట్ల మేర ఎస్ఏఓ రుణాలు అందించినట్లు తెలిపారు. గృహాలపై రూ.కోటి మేర రుణ సౌకర్యం అందజేశామని వివరించారు. సొసైటీ సీఈఓ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సొసైటీ ప్రాంగణంలో కామన్ సెంటర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో విద్యుత్ బిల్లులు, టెలిఫోన్ బిల్లులు ఇతరత్రా సేవలను అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీ సుభాషిణి, ఐ.సుబ్బరామిరెడ్డి, సూపర్‌వైజర్ ఎస్.స్వప్న, సొసైటీ డైరెక్టర్ జనార్దన్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 50 కుటుంబాల చేరిక



పార్టీలో చేరిన వారితో చలపతిరావు, నాయకులు

కొడవలూరు : మండలంలోని యల్లాయపాళెం మజరా రామాపురంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నేత ఇసనాక సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 ముస్లిం, ఎస్టీ కుటుంబాలు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. చంద్రబాబు ఇతర పార్టీలను నమ్ముకుని వారి పొత్తులతో ఎన్నికలకు వస్తున్నారని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలపై నమ్మకంతో ఒంటరిగానే పోటీ చేస్తున్నారని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రసన్నకుమార్‌రెడ్డిని, ఎంతో క్రమశిక్షణ వ్యక్తిత్వం కలిగిన విజయసాయిరెడ్డిలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపీటీసీ కె.వెంకటరమణారెడ్డి, నాయకులు షేక్ సమీఉద్దీన్, మాబాషా, జడ్డా అమరావతి, జాజుల వెంకటరమణయ్య, బి.వేణుసింగ్, జె.మనోజ్‌కుమార్, కట్టా రమణయ్య, ఆరీఫ్, కె.నవీన్, రషీద్, కె.గోపి, జె.మధు పాల్గొన్నారు.

ఏళ్లనాటి కల నెరవేరింది



పట్టాలు అందుకున్న రైతులతో ఎమ్మెల్యే ప్రసన్న

కోవూరు : కొడవలూరు మండలం మానెగుంటపాడు, రామన్నపాళేనికి చెందిన 26 మంది రైతులకు అసైన్‌మెంట్ పట్టాలను ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆయన నివాసంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ తమ ఏళ్లనాటి కల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నెరవేరిందని తెలిపారు. ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డితో పాటు డీసీఎమ్మెస్ చైర్మన్ వి.చలపతిరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చిన్నారులను పనులకు పంపితే కేసులు



మాట్లాడుతున్న ఏపీసీ ఉషారాణి

కోవూరు : బడిఈడు చిన్నారులను పనులకు పంపితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఎస్ఏ ఏపీసీ ఉషారాణి హెచ్చరించారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలో ఆమె బుధవారం పర్యటించారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్య అందుతోందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలను పాఠశాలలకు పంపాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓలు రహీమ్, చెంచులక్ష్మమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ సాకెత్ పాల్గొన్నారు.

సూక్ష్మపోషకాలు అందేలా చర్యలు



మాట్లాడుతున్న మండల ఏఏబీ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి

కోవూరు : రానున్న వ్యవసాయ సీజన్‌కు సంబంధించి రైతులకు సూక్ష్మపోషకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని మండల ఏఏబీ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతుభరోసా కేంద్రంలో మండల ఏఏబీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌కు సంబంధించి ధాన్యం ధర బాగుందని, రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల ఏఓ ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు మెహరున్నీసా, చైతన్య పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



కోవూరు : వలంటీర్ కుటుంబసభ్యులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న



తోటపల్లిగూడూరు : బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న మంత్రి కాకాణి

తోటపల్లిగూడూరు : మండలంలోని విలుకానుపల్లి గ్రామానికి చెందిన ఉడతా సుబ్రహ్మణ్యం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చెన్నైలోని వైద్యశాలలో చికిత్స తీసుకున్నారు. ఈ క్రమంలో బాధిత కుటుంబసభ్యులకు సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.2 లక్షల చెక్కును వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

- **కోవూరు :** కొడవలూరు మండలం నార్తురాజుపాళేనికి చెందిన వలంటీర్ సతీష్ గుండెపోటుతో మృతిచెందాడు. అతని కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.5 లక్షలు మంజూరు కాగా నెల్లూరులోని ఎమ్మెల్యే ప్రసన్న నివాసంలో ఆ చెక్కును అందజేశారు. డీసీఎంఎస్ చైర్మన్ చలపతిరావు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: నగర పంచాయతీ పరిధిలోని ఖాజానగర్‌లో తాళం వేసిన ఇంట్లో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. ఖాజానగర్‌లో నివాసం ఉంటున్న షేక్.రియాజ్ మంగళవారం రామకృష్ణానగర్‌లోని తన తల్లి నివాసానికి వెళ్లారు. బుధవారం సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉండడాన్ని గుర్తించారు. లోపలికి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న రెండు సవర్ల బంగారం, రూ.50 వేల నగదును అపహరించారని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సీఐ హైమారావు ఆధ్వర్యంలో క్లూస్‌టీమ్ ఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

బుచ్చి మహిళకు అవార్డు



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : బుచ్చిరెడ్డిపాళెం మండలానికి చెందిన మాటేటి నీరజాదేవికి ఎన్ఎస్ అంతర్జాతీయ సంస్థ జ్యోతిష్యబ్రహ్మ బిరుదును ప్రదానం చేసింది. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ జ్యోతిష్య శాస్త్రంలో తాను చేసిన సేవలను గుర్తించి ఈనెల 10న హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో అవార్డును ప్రదానం చేశారన్నారు. ప్రస్తుతం రాహు, కేతువులపై రీసర్చ్ చేస్తున్నట్లు ఆమె వివరించారు.